# విశేషత యొక్క సంస్కారమే బ్రాహ్మణుల సంస్కారం, దీనిని స్వతహా స్మృతిస్వరూపంగా చేసుకోండి ... 25-1-94

## భాగ్యం యొక్క శ్రేష్టరేఖను గీసుకునే కలం ఇచ్చే భాగ్యవిధాత బాబా, భాగ్యవాన్ విశేషాత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా విశ్వంలో తన యొక్క విశేషాత్మలను చూస్తున్నారు. డ్రామానుసారం ఆత్మలైన మీకు ఎంత విశేషమైనపాత్ర నిర్ణయించబడి ఉందో! ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క విశేషతలను చసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డను చూసి ఓహో పిల్లలూ! అనే స్నేహగీతం మనస్సులోకి వస్తుంది. వెనువెంట పిల్లల మనస్సు నుండి ఓహో! ఓహో!! అనే పాట సదా వస్తుందా? అని కూడా చూస్తున్నారు. ప్రతి కర్మలో, ప్రతి అడుగులో, ప్రతి సంకల్పంలో ఈ శ్రేష్టఅనుభవం అవుతుందా లేదా అప్పుడప్పుడు అవుతుందా? సాధారణజీవితం నుండి విశేషజీవితం సదా స్వతహాగా ఉంటుందా లేదా స్మృతిలోకి తెచ్చుకోవటం ద్వారా అనుభవం అవుతుందా? జీవితం అంటున్నారు, జీవితం అంటే సదా మరియు స్వతహాగా ఉండేది అని అర్ధం. స్మృతిలోకి తీసుకువస్తే అనుభవం చేసుకోవటం, మరియు స్మృతిలోకి తీసుకురాకపోతే విశేష జీవితానికి బదులు సాధారణజీవితాన్ని అనుభవం చేసుకోవటం - ఇది విశేషాత్మలైన మీ విశేషత కాదు. బ్రాహ్మణ జన్మయే విశేషజన్మ. ఎవరి జన్మయే విశేషమో వారి జీవితం కూడా ఎలా ఉంటుంది? విశేషంగా ఉంటుందా లేదా సాధారణంగా ఉంటుందా? బ్రాహ్మణ జన్మ కూడా శ్రేష్టం, బ్రాహ్మణ కర్మ కూడా శ్రేష్టం, బ్రాహ్మణ ధర్మం కూడా శ్రేష్టం.ఎందుకంటే బ్రాహ్మణ జన్మదాత, బ్రాహ్మణ ధర్మస్థాపకులు - సర్వశ్రేష్ట పరమాత్మ మరియు ఆది ఆత్మ అయిన బ్రహ్మాబాబా. ఎలా అయితే రచయిత సర్వశ్రేష్టమో అలాగే రచన కూడా సర్వశ్రేష్టం అంటే విశేషం. బ్రాహ్మణుల కర్మ విశేషమైనది, ఎందుకు? ఎందుకంటే కర్మలో అనుసరించడానికి మీ అందరి ఎదురుగా ఆదిఆత్మ బ్రహ్మాబాబా ఉదాహరణగా ఉన్నారు. కర్మలో సాకార బ్రహ్మాబాబానే అనుసరిస్తున్నారు అందువలన భాగ్యవిధాత అంటే కర్మ ద్వారా భాగ్యరేఖను శ్రేష్టంగా చేసేవాడు బ్రహ్మ అని మహిమ చేయబడింది. భాగ్యరేఖను గీసుకునే కలం - కర్మ. శ్రేష్టకర్మకు సహజగుర్తు - బ్రహ్మాబాబా. అందువలనే మీరందరు విశేషంగా పురుషార్ధం అంటే బాబా సమానంగా అవ్వటం అని వర్ణన చేస్తారు.

ఈ అవ్యక్త సంవత్సరంలో అందరి లక్ష్యం ఏమిటి? నిరాకారి స్థితిలో నిరాకార తండ్రి సమానంగా అశరీరిస్థితిని అనుభవం చేసుకున్నారా? సాకార కర్మలో బ్రహ్మాబాబా సమానంగా అవ్వటంలో నెంబర్‌వారీగా అనుభవం చేసుకున్నారా? కనుక విశేష జీవితానికి ఆధారం - విశేషజన్మ, ధర్మం మరియు శ్రేష్టకర్మ. ఎలా అయితే లౌకిక జీవితంలో కూడా ఏ ఆత్మ అయినా రాజకుటుంబంలో రాజకుమారి లేదా రాజకుమారుడుగా జన్మ తీసుకుంటే ఆ జన్మ యొక్క విశేషత కారణంగా వారికి ప్రతి సమయం సదా మరియు స్వతహాగానే నేను రాజకుమారి లేదా కుమారుడను అనే స్మృతి ఉంటుందా లేక మాటిమాటికీ నేను రాజకుమారిని అని స్మృతిలోకి తెచ్చుకుంటారా? సహజంగా గుర్తు ఉంటుంది కదా! దాని కోసం పురుషార్ధం చేస్తారా ఏమిటి? తమ అభిరుచి వలన కర్మ ఎంత సాదారణమైనది అయినా కానీ తమ జన్మ యొక్క విశేషతను మర్చిపోతారా? ఆ

Created by Universal Document Converter

స్మృతి స్వతహాగా మరియు సంస్కారంగా అయిపోతుంది. బ్రాహ్మణాత్మలైన మీ సంస్కారం ఏమిటి? విశేషమైనదా లేక సాధారణమైనదా? ఇప్పుడు కూడా కొంతమంది పిల్లలు ఏదైనా సాధారణకర్మ చేసినప్పుడు బాప్‌దాదా ముందు తమని తాము నిర్దోషిగా రుజువు చేసుకునేటందుకు ఏమంటారు? నేను ఈ కర్మ చేయాలి అనుకోలేదు కానీ ఇది నా సంస్కారం అందువలన అలా జరిగిపోయింది అంటారు. నిజానికి ఇలా అనటం లేదా ఆలోచించటం యదార్ధమేనా? నేనెవరు? బ్రాహ్మణజీవితం కలిగినవారు కదా! బ్రాహ్మణ జీవితం కలిగిన ఆత్మ ఇది నా సంస్కారం అని ఆలోచించవచ్చా? ఇలా అనటం సరైనదా? మరయితే ఆ సమయంలో ఎందుకు అంటున్నారు? ఆ సమయంలో బ్రాహ్మణ ఆత్మ మాట్లాడటం లేదు, మాయ మాట్లాడుతుంది అంటే ఈ సాధారణ సంస్కారం లేదా మాయా సంస్కారం స్వతహాగా పనిచేసేస్తుంది కదా అందువలనే అనుకోలేదు కానీ అయిపోయింది అని అంటారు. అలాగే బ్రాహ్మణ సంస్కారం అంటే విశేషత యొక్క సంస్కారం కూడా స్వతహాగా ఉండాలి. స్వతహా వస్తువు సదా ఉంటుంది. విశేషజీవితం యొక్క స్మృతి సంస్కార రూపంలో స్వతహాగా ఉండాలా లేదా అప్పుడప్పుడు మర్చిపోయి అప్పుడప్పుడు స్మృతి చేయాలా? సదా స్మృతిస్వరూపంలో ఉండండి. స్మృతిలోకి తీసుకురావటం కాదు, స్మృతిస్వరూపంగా ఉండాలి. అందువలన బాప్‌దాదా చూస్తున్నారు - సమయాన్ని అనుసరించి అవ్యక్తసంవత్సరం సమాప్తి అయిపోయింది కానీ బాప్‌దాదా సమానంగా స్వయాన్ని సంపన్నం చేసుకున్నారా? ఈ అవ్యక్త సంవత్సరం యొక్క విశేషలక్ష్యం ఏమి పెట్టుకున్నారు - అవ్యక్తంగా అంటే ఫరిస్తా స్వరూపంగా అవ్వాలి మరియు తయారుచేయాలి. అందరు ఇదే లక్ష్యం పెట్టుకున్నారు కదా మరయితే ఫలితం ఏమి వచ్చింది? మిమ్మల్ని మీరు పరిశీలించుకున్నారా? ఫరిస్తా భవ! అనే వరదానం కూడా వరదాత నుండి లభించింది కనుక వరదానం మరియు లక్ష్యం - రెండింటి స్మృతి ద్వారా ఎంత వరకు సఫలతను అనుభవం చేసుకున్నారు? ఈ సూక్ష్మపరిశీలన స్వయంలో చేసుకున్నారా! లేదా అవ్యక్తసంవత్సరం సమాప్తి అయిపోయింది కదా, శక్తిననుసరించి ఏదైతే అనుభవం చేసుకున్నారో డ్రామానుసారం అది సరి అని అనుకుంటున్నారా? సంవత్సర పరివర్తనతో పాటు వెనువెంట స్వపరివర్తన యొక్క వేగం ఎలా ఉంది - ఈ విధితో పరిశీలించుకున్నారా? ఎలా అయితే సంవత్సరం సమాప్తి అయిపోయిందో అలాగే స్వయం లక్ష్యం మరియు లక్షణాలలో సంపన్నంగా అయ్యారా లేదా ఈ సంవత్సరంలో మరికొంత తయారవుతాము అని ఆలోచిస్తున్నారా? సమయం మరియు స్వయం యొక్క వేగం సమానంగా ఉందా? వాస్తవానికి సమయం కంటే స్వయం యొక్క వేగం తీవ్రంగా ఉండాలి ఎందుకంటే సమాప్తి సమయం తీసుకువచ్చేటందుకు విశేషాత్మలైన మీరే నిమిత్తులు. తీవ్రవేగంతో సంవత్సరం అయితే సంపన్నం అయిపోయింది. సంవత్సరం ఎలా అయిపోయిందో తెలిసిందా? కనుక పరిశీలించుకోండి - విశేషాత్మనైన నా యొక్క పరివర్తనా వేగం తీవ్రంగా ఉందా లేదా అప్పుడప్పుడు తీవ్రంగా, అప్పుడప్పుడు మధ్యమంగా ఉందా?

ఫరిస్తా అంటే పాతసంస్కారాలు మరియు పాతప్రపంచంతో సంబంధం ఉండదు. కనుక పరిశీలించుకోండి - పాత ప్రపంచం యొక్క ఏ ఆకర్షణ అయినా అంటే సంబంధ రూపంలో లేదా మీ దేహం యొక్క ఆకర్షణ రూపంలో లేదా ఏ దేహధారి వ్యక్తిపై ఆకర్షణ రూపంలో, ఏ వస్తువుపై అయినా ఆకర్షణ రూపంలో అయినా ఎంత శాతంలో ఉంది? అని. అదేవిధంగా పాతసంస్కారాల ఆకర్షణ సంకల్ప రూపంలో, వృత్తి రూపంలో, వాణి రూపంలో, సంబంధ,

Created by Universal Document Converter

సంపర్కాలు అంటే కర్మ రూపంలో ఎంత శాతంలో ఉంది?అని. ఫరిస్తా అంటే డబల్‌లైట్. మరయితే నిజమైన లైట్‌స్వరూపం స్మృతి స్వరూపంలో ఎంత వరకు ఉంది? వెనువెంట లైట్ అంటే తేలికతనం, స్వపరివర్తనా పురుషార్థంలో ఎంత వరకు లైట్ అంటే తేలికగా ఉన్నారు? మనస్సు అంటే సంకల్పశక్తిలో వ్యర్థాన్ని సమర్థంలోకి పరివర్తన చేయటంలో అంటే వ్యర్థ బరువుని తేలిక చేసుకోవటంలో ఎంత వరకు సఫలులు అయ్యారు? ఇదేవిధంగా సమయం వ్యర్థం మరియు వ్యర్థసాంగత్యం, వ్యర్థ వాతావరణం వీటన్నింటిని పరివర్తన చేయటంలో ఎంత వరకు తేలికగా ఉన్నానా? బ్రాహ్మణపరివారం యొక్క సంబంధంలో, సేవాసంబంధంలో ఎంత వరకు తేలికగా ఉన్నారు? దీనినే ఫరిస్తాస్థితి యొక్క తీవ్రవేగవంత స్థితి అని అంటారు. ఈ విధితో పరిశీలించుకోండి మరియు భవిష్యత్తు కొరకు మార్పు అంటే పరివర్తన చేసుకోండి. మీ బ్రాహ్మణజన్మ యొక్క విశేషతను సహజ సంస్కారంగా చేసుకోవాలి; దీనినే సహజపురుషార్థం అని అంటారు. నేను ఒక విశేషాత్మను అని కేవలం ఈ స్మృతి స్వరూపంలో స్థితులవ్వండి అప్పుడు బాబా సమానంగా అవ్వడాన్ని చాలా సహజంగా అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే స్మృతిస్వరూపం నుండి సమర్థస్వరూపంగా అయిపోతారు. సంవత్సరం అయితే పూర్తి అయిపోయింది. బాప్‌దాదా అయితే ఫలితం చూస్తారు కదా! ఫలితంలో ఎక్కువమంది శక్తిననుసరించి ఉన్నారు మరియు సదా శక్తిశాలిగా అయితే శక్తిననుసరించి ఉన్నవారి కంటే తక్కువమంది ఉన్నారు.

స్మృతిదినోత్సవం కూడా చాలా స్నేహంతో జరుపుకున్నారు. ఇప్పుడు ఎలా అయితే విశేషంగా స్నేహంతో జరుపుకున్నారో అలాగే స్నేహానికి రుజువుగా బాబా సమానంగా స్మృతిస్వరూపంగా అవ్వవలసిందే. విన్నారా ఫలితం? ఇక ముందు ఏమి చేయాలి? శక్తిననుసరించి ఉంటారా లేదా సదా శక్తిస్వరూపంగా ఉంటారా? ఈ సంవత్సరంలో ఎక్కువమంది సదా శక్తిశాలి యొక్క రుజువు ఎంత వరకు ఇస్తారో చూస్తాను? టీచర్స్ ఏమని భావిస్తున్నారు? ఏ వరసలోకి వస్తారు? సదా శక్తిశాలి. అందరి ఫోటో టి.విలో వచ్చేస్తుంది. ఏమైపోయినా కానీ, ఎలాంటి పరిస్థితి వచ్చినా కానీ సదా శక్తిశాలిగా ఉండాలి. ఎవరెవరు ఏ గ్రూప్‌లో వచ్చారో పేర్లు నోట్ అవుతాయి కదా? ఇప్పుడు టీచర్స్ యొక్క సమ్మేళనం జరగనున్నది కదా! అప్పటి వరకు టీచర్స్ అందరి ఫలితం ఎలా ఉంటుంది? ఎవరైతే చేయాలను కుంటారో వారు ఎప్పుడో చేస్తాం అని ఆలోచించరు. ధృడసంకల్పం అంటే ఇప్పుడే అని అర్థం. సాధారణ సంకల్పం అంటే ఎప్పుడో అవుతాము అని అర్థం. ఎప్పుడో అనేవారా లేదా ఇప్పుడే అనేవారా? శక్తిసేన చాలా పెద్ద సేన. ఎప్పుడో అనేవారా లేదా ఇప్పుడే అనేవారా? పాండవులు ఏమనుకుంటున్నారు? అందరి పేర్లు నోట్ అవుతున్నాయి. ఇప్పుడు పేర్లు చెప్పటంలేదు చివరికి ఆ సమయం కూడా వస్తుంది అప్పుడు పేర్లు కూడా చెప్తారు. అర్థమైందా!

అందరి కంటే ఎక్కువమంది ఏ జోన్‌వారు వచ్చారు? పంజాబ్ –ఇండోర్ వారు ఏమి అద్భుతం చూపిస్తారో చూస్తాను! టీచర్స్ కూడా ఎక్కువమంది వస్తున్నారు, సంఖ్య ఎక్కువగా ఉంటే టీచర్స్ కూడా ఎక్కువమంది ఉంటారు. పంజాబ్‌వారు మొదటి నెంబర్ తీసుకుంటారా లేదా రెండవనెంబర్ తీసుకుంటారా? ఇండోర్ వారు కూడా నెంబర్‌వన్ తీసుకుంటారా? కర్ణాటక వారు ఏమి చేస్తారు? ఏ నాటకం చూపిస్తారు? కర్ – నాటక్ అయితే హీరో నాటకాన్ని చూపించాలి, మామూలు నాటకం చూపించటం కాదు. ఇక మహారాష్ట్ర వారైతే మహాన్‌గానే అవుతారు కదా? మరియు యు.పి (ఉత్తరప్రదేశ్) ని ఏమంటారు? యు.పిలో నదులు ఉన్నాయి అంటే యు.పి

Created by Universal Document Converter

వారు పతితులను పావనం చేసేవారు. పావనంగా అవ్వటం మరియు చేయటంలో నెంబర్‌వన్. యు.పి వారు కూడా నెంబర్‌వన్ అవుతారు. ఈ సమయంలో అయితే ఎవరు రెండవనెంబర్ అని అనరు. రాజస్థాన్‌కి అయితే చాలా అదృష్టం. రాజస్థాన్‌లోనే చరిత్రభూమి ఉంది. ముఖ్య కేంద్రం రాజస్థాన్‌లోనే ఉంది కదా! ఎక్కడ ముఖ్య కేంద్రం ఉంటుందో అది ఏమౌతుంది? ముఖ్యస్థానం అవుతుంది కదా! మేము నెంబర్‌వన్ అని అందరు సంతోషంగా చెప్తున్నారు కానీ మరలా అక్కడికి వెళ్ళి ఏం చేయము...చేయలేక పోతున్నాము...అనుకోవటంలేదు కానీ అయిపోతుంది....అని అనకూడదు మరియు ఇలాంటి భాష ఆలోచనలో కూడా రాకూడదు. మంచిది, డబల్‌విదేశీయులు కూడా సేవలో బాగా పరుగు పెడుతున్నారు మరియు పరుగుపందెంలో నెంబర్‌వన్ రావాలి కదా! దేశీయులకు ధైర్యం ఇప్పించడంలో విదేశీయులు మంచిగా నిమిత్తం అయ్యారు. ఇలా ధైర్యం ఇప్పించినందుకు ఎగ్స్ట్రా సహాయం కూడా లభిస్తుంది. అర్ధమైందా! దీనిని స్మృతిలో ఉంచుకుని సహజంగా ముందుకు వెళ్ళండి మరియు ముందుకు తీసుకువెళ్ళండి. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ విశేషాత్మలకు, సదా సాకార బ్రహ్మ యొక్క శ్రేష్టకర్మను అనుసరించే కర్మయోగి ఆత్మలకు, సదా విశేషతను సహజ సంస్కారంగా చేసుకునే కోట్లలో కొద్దిమంది ఆత్మలకు, సదా ధృడ సంకల్పం ద్వారా విశేషజన్మ, ధర్మం మరియు కర్మ యొక్క స్మృతిస్వరూప ఆత్మలకు బాప్‌దాదా యొక్క విశేషతా సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## త్రికాలదర్శి స్థితి అనే శ్రేష్ఠ ఆసనం ద్వారా సదా విజయీ అవ్వండి...1-2-94

**దివ్యబుద్ధి లేదా విశాలబుద్ధి యొక్క వరదానం ఇచ్చే బాప్‌దాదా తన యొక్క మాస్టర్ త్రికాలదర్శి పిల్లలతో మాట్లాడుతున్నారు -**

ఈరోజు త్రికాలదర్శి బాప్‌దాదా తన యొక్క మాస్టర్ త్రికాలదర్శి పిల్లలను చూస్తున్నారు. త్రికాలదర్శిగా అయ్యే సాధనం అయిన దివ్యబుద్ధి యొక్క వరదానాన్ని లేదా బ్రాహ్మణ జన్మ యొక్క విశేష బహుమతి బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకు ఇచ్చారు. ఎందుకంటే దివ్యబుద్ధి ద్వారానే బాబాని, స్వయాన్ని మరియు మూడుకాలాలను స్పష్టంగా తెలుసుకోగలరు. దివ్యబుద్ధి లేదా స్మృతి ద్వారానే సర్వశక్తులను ధారణ చేయగలరు. అందువలన మొదటి వరదానం - దివ్యబుద్ధి. ఈ వరదానాన్ని బాప్‌దాదా పిల్లలందరికీ ఇచ్చారు. కానీ ఈ వరదానాన్ని ప్రత్యక్షజీవితంలో నెంబర్‌వారీగా కార్యంలో ఉపయోగిస్తున్నారు. దివ్యబుద్ధి - త్రికాలదర్శి స్థితిని అనుభవం చేయిస్తుంది. నాలుగు సబ్జక్టులను ధారణ చేయడానికి ఆధారం - దివ్యబుద్ధి. నాలుగు సబ్జక్టుల గురించి పిల్లలందరికీ బాగా తెలుసు మరియు వర్ణన కూడా చేస్తున్నారు; కానీ తెలుసుకోవటం, వర్ణన చేయటం అందరికీ వస్తుంది. క్రొత్తవారైనా, పాతవారైనా దీనిలో అందరూ తెలివైనవారే కానీ ధారణ చేయటంలో నెంబర్‌వారీగా అవుతున్నారు. దివ్యబుద్ధి యొక్క విశేషతలు - దివ్యబుద్ధి గల ఆత్మలు ఏ సంకల్పాన్ని అయినా

Created by Universal Document Converter